# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 27 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9


## ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎస్పీ



**సూర్యాపేట సెప్టెంబర్ 26 మనం ప్రతినిధిః** తెలంగాణ సాయుధపోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... తెగువతో పోరాడిన వీరోచిత యోధురాలు ఐలమ్మ కొనియడారు. నేటి యువత ఆమె స్ఫూర్తితో ముందుకుసాగాలన్నారు. నివాళులు అర్పించినవారిలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్రావు, సిఐ రాజ శేఖర్, రాజేష్, ఆర్ఐ నారాయణరాజు, ఐటికోర్, ఆర్ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటిలో దేశంలోనే తెలంగాణ నెం.1



**సూర్యాపేట సెప్టెంబర్ 26 మనం ప్రతినిధిః**
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి) రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెం.1 అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మన్యం సధాశివరెడ్డి ఫంక్షన్ హాలులో టిఎఎస్‌కె(టాస్క్) ఆధ్వర్యంలో పలు ఐటి కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత సిఎం కేసిఆర్‌ది అయితే తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తలిసేలా చేసిన గొప్పతనం ఐటి శాఖ మంత్రి కేటిఆర్‌దని, పట్టణ ప్రాంతాలలో సైతం ఐటి హబ్ ఏర్పాటుకు వారే మూలమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో చేసిన ఉపన్యాసాలు నేడు నిజమయ్యాయని, తాను 2018 ఎన్నికల ప్రచారంలో చేసిన హామీలను నేరవేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. దేశానికే రోల్ మోడల్ సిఎం కేసిఆర్ కాగా, ప్రపంచదేశాలను ప్రభావితం చేయగల విజ్ఞానం, పరిపాలన దక్షిత మంత్రి కేటిఆర్‌కి సొంతమని కొనియాడారు. ఐటి రంగంలో అగ్రస్థానంలో కర్ణాటక రాష్ట్రాన్ని తెలంగాణ వెనక్కి నెట్టిందని, త్వరలో సూర్యాపేట యువత కలనేరవేబోతుంద న్నారు. ఎన్నో ఆశలతో దూరప్రాంతాలకు వెళ్లలేక యువత ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు ఆ పరిస్థితిలేకుండా పోతుందని, టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్) వలన ఇక్కడి యువతకు ఆ బాధ తప్పనుందని హర్షం వ్యక్తం చేశారు. ఐటి రంగంలో హైదారాబాద్ తర్వాత సూర్యాపేట అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. అతి తక్కువ కాలంలోనే 15 కంపెనీలు ముందుకు రావడం సంతోషదాయకమని, రాబోయే రోజుల్లో కంపెనీల సంఖ్య ఇంకా పెరగనుందని పేర్కొన్నారు. ఐటి కంపెనీలకు సకల సౌకర్యాలు, 24 గం. భద్రత, హై స్పీడ్ ఇంటర్‌నెట్, ఉచిత రవాణ సౌకర్యం, వంటివి కల్పించడం ప్రభుత్వం బాధ్యతని అన్నారు. నిరుద్యోగ యువత ఐటిరంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి త్వరలోనే స్కిల్ డెవెలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని సైతం ప్రారంభిస్తామని తెలిపారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్‌లకు నడుమ వారధిలా పేట ఐటి హబ్ రెండు రాష్ట్రాల ప్రజలకు తలమానికంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌డీఓ వీరబ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ స్పూర్తితో అధిగమించాలిః మంత్రి**

చాకలి ఐలమ్మ స్పూర్తితో జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను అధిగమించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ...... ఐలమ్మ సాహసమే తెలంగాణ సమాజానికి స్పూర్తి అని, సిఎం కేసిఆర్ ఆమె చూపిన బాటలోనే పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాట యోధులకు సముచిత గౌరవం లభించిందని, ఐలమ్మ ఆశయాలను నెరవేర్చడమే మనమంతా ఆమెకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్‌లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్‌పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గవర్నర్ నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకుంటానని అనటం అర్థరహితంః మంత్రి**

ఎమ్మెల్సీల తిరస్కరణ విషయంలో తప్పుడు నిర్ణయం తీసుకున్న గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకుంటానని అనడం అర్థరహితమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆమె చెప్పె సాకులు గురువింద సామెతను గుర్తుకు తెస్తున్నాయని, సెల్ఫ్‌గోల్ చేసుకోవడానికే ఆ నిర్ణయమని పేర్కొన్నారు. బిజెపి నుండి గవర్నర్‌గా వచ్చి ఎదుటివారిని పార్టీ పేరుతో తిరస్కరించడం సమంజసం కాదని, గవర్నర్ చెప్పె లెక్క ఆమెకూ వర్తిస్తుందని ఎద్దేవా చేశారు. గవర్నర్ పదవికి అర్హురాలుకాకుండా పోతుందని, నీతులు చెప్పే గవర్నర్ నైతిక విలువలు పాటిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

- నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ
- 600 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత
- నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు
- నల్గొండ ఎస్పీ అపూర్వ రావు



**నల్గొండ -సెప్టెంబర్ 26 (మనం ప్రతినిధి) :** జిల్లాలో రేపు నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రెవెన్యూ, మున్సిపల్, ఆర్ఎంబి,ఇరిగేషన్,విద్యుత్ , అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిమజ్జనం ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ఏర్పాటు చర్యలు తీసుకుంది అని జిల్లా యస్.పి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారని అన్నారు. నాగార్జునసాగర్, వాడపల్లి తదితర ప్రాంతాలలో (14వ మైలురాయి. వినహా) నిమజ్జనానికి 14 అడుగులకు పైబడిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని 12 అడుగులకు పైబడిన విగ్రహాలను చర్లపల్లి భీమసముద్రంలో, మిగతా విగ్రహాలను వల్లభరావు చెర్వులో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.

**-సిసిటివి కెమెరాల పర్యవేక్షణ లో శోభ యాత్రు**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 3979 సీసీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

**-శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి**

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని భీమ సముద్రం, వల్లభరావు చెర్వు,మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్, అడవిదేవులపల్లి,దేవరకొండ కొండబిమనపల్లి, పెద్ద మునిగల్, డిండి,వద్ద పోలీసు శాఖ 4లో...

# గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మతాలకు, కులాలకు అతీతంగా వినాయకుని చతుర్థిని ప్రజలు, భక్తులు జరుపుకుంటారని, ఐకమత్యానికి ప్రతీకా ఈ పండుగని అన్నారు. ఎంతో ప్రశాంతంగా ఈ వేడుకలను నిర్వహించుకుంటారని తెలిపారు. నాడు బ్రిటిష్ వారిని పారద్రోలటానికి దేశప్రజలకు ఐక్యంగా పోరడానికే తిలక్ ఈ చతుర్థి వేడుకలను చేపట్టారని అన్నారు. నవరాత్రుల అనంతరం చేపట్టే శోభాయాత్ర, నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డిలు కలిసి వరుణ్‌రావును శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఐలాపురం గౌరీ, లింగంపల్లి అనిత, నాయకులు భూతరాజు



సైదులు, గణేష్‌ఉత్సవ కమిటీ సభ్యులు హరీష్, ఉపేందర్, అభి, శ్రీనివాస్, కృష్ణ, రాఘువ, వార్డు ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో అన్నదానం

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని సూర్యాపేట మున్సిపాలిటీ కార్యలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని మండపం వద్ద చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ దంపతుల ఆధ్వర్యంలో స్టీల్ పాత్రలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పట్టణంలో అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రజలు తొమ్మిదిరోజుల పాటు గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్లాస్టిక్ రహితంగా స్టీల్ వస్తువులలో అన్నదానం నిర్వహించడం వలన ప్రజలకు సందేశం ఇచ్చినట్లు అవుతుందని పేర్కోన్నారు. అంతకు ముందు చైర్ పర్సన్ దంపతులిద్దరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు తాహేర్ పాషా, నీలాలింగ నాయక్, సురేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



**విద్యానగర్‌లో అన్నదానం**

పట్టణంలోని 45వ వార్డు విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపం నందు ఆ వార్డు కౌన్సిలర్ గండూరి పావని ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మహిళ భక్తులకు పసుపు కుంకుమ, చీర, గాజులను వాయినంగా ఇచ్చారు.అనంతరం పలు వార్డులలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, వెంకన్న, చంద్రమోహన్, రమేష్, నాగరాజు, బిక్షం, సాలయ్య, సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు.

# గోవుల పంపిణి



**తిరుమలగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్:** మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో మంగళవారం 10 మంది రైతులకు ఒక్కోక్కరికి రెండు చోప్పున కోడెదూడలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ స్వయంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గోవుల నుండి వచ్చే పేడ, మూత్రంతో సేంద్రీయ పద్ధతిలో ఎరువులను తయారు చేసుకుని పంటలను పండించవచ్చునని, తద్వారా అధిక దిగుబడిని పొందవచ్చునని పేర్కోన్నారు. ఫెస్టిసైడ్స్ మందుల వాడకంతో భూసారం దెబ్బతిని భవిష్యత్ తరాలకు విషపూరిత ఆహార పదర్థాలను అందించినవారమవుతామని, ఆవులను పెంచుకుంటునే వాటి ద్వారా సేంద్రీయ ఎరువును పొంది భూసారాన్ని కాపడవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దుర్గం రోజా, కటికనేని శ్రీధర్, సర్పంచ్‌లు గాజుల వీరయ్య, రవీందర్, గోశాల ప్రతినిధులు దేవేందర్, గ్రామ రైతులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గోన్నారు.

# పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గోన్న 13వ వార్డు కౌన్సిలర్

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ సతీమణి 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక సూర్యాపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలకు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... గణపతి చతుర్థి వేడుకలను ప్రజలు, భక్తులు ఎంతో నిష్ఠతో, ప్రశాంతమైన వాతవరణంలో నవరాత్రులను విఘ్నేశునికి పూజలు నిర్వహించిన అనంతరం చేపట్టే శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. పట్టణంలో బర్లపెంట, కృష్ణటాకీస్, జమ్మిగడ్డ, పెన్‌పహాడ్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద చేపట్టిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలలో పాల్గోన్నారు.



# రెండు రోజులు మార్కెట్‌కు సెలవు

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** నేడు గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం, గురువారం మిలాద్ ఉన్- నబి పండుగ కావడంతో రెండు రోజుల పాటు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు ఇంచార్జ్ కార్యదర్శి ఫసియోద్దిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను 29 శుక్రవారం నుండి మార్కెట్‌కు తీసుకురావచ్చునని పేర్కోన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**తిరుమలగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్:** ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డా. మల్లెల వందన అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలో జ్వర సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రతి వారంలో ఒకరోజును తమ ఇండ్లను, పరిసరాలను తప్పకుండా శుభ్రంగా ఉంచుకోవడానికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూప కూమారి, డా. సమతరాణి, లలిత, ఖ ధీర్‌ఖాన్, నర్సింహారెడ్డి, విజయ్, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఐలమ్మ జయంతి వేడుకలు



**తిరుమలగిరి సెప్టెంబర్ 26 మనం న్యూస్:** మున్సిపాలిటీ కార్యాయంలో మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, కమీషనర్ దండు శ్రీను, వార్డు కౌన్సిలర్‌లు పత్తేపురం సరిత, ప్రియలత, సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మెడికల్ కళాశాలలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, తమతమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తయారు చేసిన ఆర్ట్ క్రాఫ్ట్‌లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజులరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఈఇ శివప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

## మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పర్యటను విజయవంతం చేయాలి



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్26(మనం న్యూస్):** ఈనెల 29న తుంగతుర్తి నియోజకవర్గంలో కేంద్రంలో 4కోట్ల రూపాయాలతో సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు నిర్మాణ పనులకు శంకస్థాపన మరియు తుంగతుర్తి ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆలయానికి వస్తున్న నేపథ్యంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. అలాగే జాజిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ సాగు నీటిరంగ నిపుణులు ఆర్ విద్యాసాగర్‌రావు విగ్రహావిష్కరణ కార్యక్రమం మరియు శ్రీరామరాజు లక్ష్మీరాఘవరావు కళ్యాణ మండపం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ విద్యాసాగర్‌రావు, సర్పంచ్‌లు కుంభం ఉషారాణినాగరాజు, బైరబోయిన సునితరామలింగయ్య, కొప్పుల సోమిరెడ్డి, కోటమర్తి మల్లయ్య, పొన్న హరిప్రసాద్, నర్సింగ వెంకన్న, పెద్ది శ్రీను, బొమ్మరబోయిన వెంకన్న, కుంభం నాగరాజు, లోడంగి నాగరాజు, నిమ్మల యాదయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవ మెడికల్ క్యాంపు



హుజూర్‌నగర్,సెప్టెంబర్26,మనంన్యూస్: పట్టణంలోని మున్సిపాలిటీ అవరణలో మంగళవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారి డా. సన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... పరిశుభ్రత ప్రతిఒక్కరి భాధ్యతనే భావనను బలోపేతం చేయడమే లక్ష్యంగా స్వచ్ఛతాహీ సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పరిశుభ్రతను పౌర విధిగా భావించి వ్యర్థాలను విభజించి పరిశుభ్రమైన దేశాన్ని తయారు చేయడంలో శ్రమించాలని కోరారు. ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని ఇంటి చుట్టు పక్కల కుండలు, టైర్లు, జాడీలు డిస్పోజల్ గ్లాస్ లేకుండా చూడాలని వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డా. ప్రశాంత్, మేనేజర్ యాకూబ్‌పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సీహెచ్ఓ పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్‌బేగం, ఎల్‌టీ రమేస్, మున్సిపల్ సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శం



**తుంగతుర్తి సెప్టెంబర్ 26 మనం న్యూస్:** తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి సూర్తి దాయకమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భూమి కొసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాముల, రజాకారుల పై ఉక్కుపిడికిలి బిగించి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ జయంతి, వర్థంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఆమె ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుడిపాటి సైదులు, గుణగంటి రాములుగౌడ్, నాగమల్లు, శ్యాంసుందర్, వంశీ, బిక్షం, వెంకన్న, శ్రీనివాస్, సురయ్య, ప్రసన్న, వెంకన్న, రవికూమార్, పరమేష్ తదితరులు పాల్గోన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

– మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్26,మనంన్యూస్:** పట్టణంలోని 24వ వార్డులో గణపతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వార్డు ఇంఛార్జ్ యడ్ల విజయ్ ఆధ్వర్యంలో మహఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. మహఅన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, బంధుమిత్రులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని తృప్తిగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, గుండా ఫణికుమారి, కేఎల్ఎన్‌రావు, గాయత్రిభాస్కర్, అమరబోయిన సతీష్, దాసా నాగేశ్వర్‌రావు, శ్రీమన్నారాయణ, మధిర ప్రతాప్‌రెడ్డి, డా. అనంత్ శేఖర్, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్26(మనం న్యూస్):** సాయుద తెలంగాణ రైతంగా పోరాటయ యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల గ్రంధాలయ ఛైర్మన్ పంది యుగేందర్, ఎంపీటీసీ రాచకొండ గీతాసురేష్, సీనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ నవీన్, బీఆర్ఎస్ నాయకులు గౌసిద్దీన్, ఈశ్వర్, బాస్కర్‌రెడ్డి, వెంకన్న, కంప్యూటర్ ఆపరేటర్లు సుదీర్‌రెడ్డి, సంతోష, నవిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ల సహకారాన్ని ప్రభుత్వం గుర్తించాలి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్26(మనం న్యూస్):** కరోన మహమ్మారి కష్టకాలంలో వైరస్ నియంత్రణలో ఆశ వర్కర్లు పోషించిన కీలక పాత్రను ప్రజలకు అందించిన సేవలను గుర్తించాలని ఆశవర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నకిరేకంటి కవిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కల సమ్మె రెండో రోజుకు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆశ వర్కర్ ఇన్సూరెన్స్ వసతి హెల్త్‌కార్డ్ సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్య బీమా వర్తింపజేయాలని పిక్సిడ్ వేతనం కనీస వేతనం నెలకు రూ. 21వేలు పెంచాడలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో సుమలత, జక్కి నాగమణి, సుజాత, మామిడి సబితా, కనకమ్మ, ఇందిరా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతవరణంలో గణేష్ ఉత్సవాలు



**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** ప్రతి ఒక్కరు ప్రశాంతమైన వాతవరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని బాజాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారంగ్రామంలోని బిడ్జీ వద్ద స్వయంకృషి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుని ప్రశాంత వాతవరణంలో నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోకల వెంకటేశ్వర్లు, రాములు, సుందరిరామారావు, మల్లయ్య, రవి, మధు, యూత్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## యూత్‌కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శిగా నాగార్జున నియామకం

**హుజూర్‌నగర్,సెప్టెంబర్26,మనంన్యూస్:** మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం గ్రామానికి చెందిన పడిగ నాగార్జునను హుజూర్‌నగర్ మండల యూత్‌కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ మంగళవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసి ఎంపీ క్యాంపు కార్యాలయంలో నియమక పత్రాన్ని అందజేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి..

## రెండవ ఏఎన్ఎం మండల అధ్యక్షురాలు సైదమ్మ



**వేములపల్లి సెప్టెంబర్ 26( మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను ప్రభుత్వము బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ శ్రీనివాసశర్మకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రెండవ ఏఎన్ఎం మండల అధ్యక్షురాలు బొమ్మ గాని సైదమ్మ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న తమపై ప్రభుత్వము చిన్న చూపు చూడటం తగదన్నారు. గత నెల 16వ తేదీ నుంచి ఈనెల 3వ తేదీ వరకు నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగిందని, తమను బేషరతుగా రెగ్యులర్ చేయడంతో పాటు 100% గ్రాస్ శాలరీ తోపాటు మరో 17 డిమాండ్స్ ను పరిశీలించడానికి ఒక త్రిషభ్య కమిటీ వేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వముఇచ్చిన హామీ మేరకు ఈ నెల 4వ తేదీన రెండవ ఏఎన్ఎం లు అందరూ విధుల్లో చేరారని ప్రభుత్వము మాకు ఇచ్చిన హామీల లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వెంటనే స్పందించి రెండవ ఏఎన్ఎం లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్యోతి, శైలజ, జయమ్మ పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**వేములపల్లి సెప్టెంబర్ 26( మనం న్యూస్):** వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా %గ్గాబా% రావులపెంట లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భూక్య లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై పోరాటం చేసి పేద ప్రజలకు అండగా నిలబడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తను పండించిన పంటను దొర గుండాలు దౌర్జన్యంతో దోచుకుపోతుంటే గుతుపలతో ఎదిరించిన ఆమె తెగువ తెలంగాణ ప్రజల పోరాట చైతన్యానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రాంతంలో గడ్డిపోచ కూడా కత్తి అయి ఎదురు తిరుగుతుంది అనడానికి ఆమె చూపిన తెగువ, పోరాట స్ఫూర్తియే అని, ఆ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని ప్రతి ఒక్కరూ చాకలి అయిలమ్మ ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అ న్నా ర ు. ఈ కా ర్య క్ర మం లో ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్ కుమార్, అమరేందర్ రెడ్డి, శ్రీధర్ కుమార్, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, చైతన్య లత, సక్కుబాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంసిఎం

## - ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు



**హాలియా సెప్టెంబర్ 26( మనం న్యూస్ ) :** హాలియా మున్సిపాలిటీ 5వ వార్డు లో కె సి యూత్ ఆధ్వర్యంలో కీ"శే"నల్లగొండ చంద్రయ్య మంగమ్మ జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు నల్లగొండ ఆంజనేయులు డి ఈ ఈ విజయలక్ష్మి ఏ %శీ% దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్ , శ్రీను, వెంకటయ్య, బాలు, సురేష్, కిరణ్, హరిబాబు, సంతోష్, శివ, అనిల్, సాయి, రాము, కోటి, వినోద్, రాజేష్, ధనుష్, సునీల్, మనోజ్, బబ్లు, శ్రీకాంత్, మరియు వార్డు పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం



**వలిగొండ, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం వద్ద శివాజీ యువజన సంఘం ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రేణుకా దేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జి రాఘవేందర్ గౌడ్ మంగళవారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం డాక్టర్ రాఘవేందర్ గౌడ్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్ పాల్గొని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన సంఘం సభ్యులు గంగ దారి విక్రమ్, కుంభం వెంకటరమణారెడ్డి, మాటూరి శివకుమార్, బుంగమట్ల శ్రీనివాస్, శిష్టి సతీష్, అవనగంటి శ్రీరామ్, శిష్టి సాయి, బుంగమట్ల మహేష్, మైసొల్ల ప్రవీణ్, గోని సాయి పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల మార్పులు, సవరణ చేయడానికి అదనపు మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. బిబి నూనె వెంకట్ స్వామి – బాదితులతో కలిసి చిట్యాల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహణ.

**చిట్యాల, సెప్టెంబర్ 26(మనం న్యూస్ ):** ఇటీవల రేషన్ కార్డులలో పేర్లు నమోదు కానీ వారి యొక్క పేర్లను అన్నిటిని నమోదు చేయడం వారి యొక్క ఫింగర్ ప్రింట్లను అప్డేట్ చేయడం వారి యొక్క ఐరిష్ కెమెరాల ద్వారా కంటిపాపలను నమోదు చేయడం ఇటువంటి కార్యాచరణకు సంబంధించి చిట్యాల లో ఒకే మీసేవ కేంద్రం ఉండడం వల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ప్రజా పోరాట సమితి నాయకులు ఎంపిడిఓ కార్యాలయం ముందు బాధితులు అందరితో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టరేట్లో ఉన్న మీసేవకు సంబంధించిన జిల్లా మేనేజర్ తో మాట్లాడి వెనువెంటనే చిట్యాల లో అదనపు మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోతే కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రత్యేకంగా హెచ్చరిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్పిఎస్ నాయకులు చిట్టిమల్ల శ్రవణ్ కుమార్ యోధ, ఉయ్యాల లింగస్వామి గౌడ్, రొయ్య అంజయ్య, ఎన్నమల్ల ప్రదీప్, దొడ్డి యాదయ్య, ఎర్రమాద శ్రీనివాస్ పటేల్ రెడపాక లక్ష్మి, పానుగుల్ల పవిత్ర, సీమ సునీత, బూడిద సంజీవ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె: శివకుమార్



**చండూరు –సెప్టెంబర్ 26 (మనం న్యూస్ ) :** చండూరు మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం 16 వ రోజుకి చేరింది. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని... కనీస వేతనాలు గ్రాడ్యుటి తదితర సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని %ఖవూూ% జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ అన్నారు. గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేదారి, సత్తెమ్మ, నాగమణి, రమణమ్మ సునీత, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,ఫ్లడ్ లైట్లు, పోలీసు పికెట్లు ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

**ఃనిమజ్జన భద్రత కోసం 600 మంది సిబ్బంది–**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ, ఒక ఏ ఎస్పీ , ఐదుగురు డీఎస్పీలు, 16 మంది సీఐలు, 50 మంది ఎస్సైలు, 534 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. వీరికి మద్దతుగా ప్రతి సబ్ డివిజన్ నుంచి 50 మంది చొప్పున మూడు డివిజన్ల నుంచి 170 మంది పోలీసు వాలంటీర్లు కూడా ఈ గణేష్ నిమజ్జన శోభాయాత్ర సభలో పాల్గొన్నారు.

–శోభయాత్ర లో పాల్గొనే భక్తులు పాటించ వలసిన నిబంధనలు–ౌ

1. శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి. కాబట్టి ప్రజలు దానికి అనుకూ లంగా సిద్ధం కావాలి.

2) గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహనాలను చెకప్ చేయించుకోవాలి. 3 ) మద్యం త్రాగి వాహనాలను నడుపరాదు . మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును, మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసికొనబడును .

4 ) డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు . 5) టపాకాయలు కాల్చరాదు . 6) మహిళలు , విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు . 7) ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది . కాబట్టి తగు జాగ్రత్తలు తీసికోవాలి . 8)నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు . 9) ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవంతంగా పూర్తి అయేటట్లు చూడాలి. ఃనిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ఉచిత పంపిణీ



**భువనగిరి, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** మహిళల రిజర్వేషన్ బిల్లుపై గ్రామ గ్రామాల్లో మహిళలందరూ మోదీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వి. శ్యామ్ సుందర్ రావు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సేవా సప్త కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం కూనూరు మరియు వీరవెల్లి గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ పథకం హెల్త్ కార్డుల ఉచిత పంపిణీ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ భారత్ ప్రధాని నరేంద్ర మోదీ పేద ప్రజల గురించి చేపట్టిన 5 లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్ పథకం గురించి ప్రజలకు వివరిస్తూ ఈ కార్డు పొందినవారు దేశంలో ఎక్కడైనా అత్యున్నత కార్పోరేట్ స్థాయి ఆసుపత్రిలో కూడా 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలలో గ్రామ గ్రామాన వీధిదీపాలు, మరుగుదొడ్లు, ఉజ్వల గ్యాస్, రేషన్ బియ్యం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు కేంద్రం ఇస్తే – రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నామని డబ్బా కొట్టుకోవడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన నరేంద్ర మోదీని గ్రామ గ్రామాల్లో మహిళలందరూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింగ్ రావు, క్యాసాని శ్రీనివాస్, మట్ట ఆంజనేయులు, బుగ్గ దేవేందర్, ఎస్టి మోర్చా జిల్లా ప్రెసిడెంట్ నరేష్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శేఖర్, మండల మహిళా మోర్చా తోటకూర శ్రీలత, వడ్డే వెంకటేష్, నల్ల మాస్ కుమార్, ముల్లె సత్యనారాయణ, వడ్లకొండ మల్లేష్, అంగడి సంపత్ కుమార్, తోటకూర అశోక్, మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీ క్రీడలలో వలిగొండ మండల విద్యార్థుల ప్రభంజనం



**వలిగొండ, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతున్న 67వ అండర్ 14 స్కూల్ గేమ్స్ మంగళవారం భువనగిరి ప్రభుత్వ కళాశాల మైదానంలో జరిగాయి. ఈ క్రీడలలో బాలికల కబడ్డీ విభాగంలో వలిగొండ మండలం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వలిగొండ జట్టు మొదటి రౌండులో మోత్కూరు జట్టుపై, రెండవ రౌండ్లో యాదగిరిగుట్టపై , మూడవ రౌండ్ లో నారాయణపూర్ జట్టుపై విజయం సాధించారు. ఫైనల్లో మోటకొండూర్ జట్టుపై పోరాడి ద్వితీయ స్థానం సాధించారు. విజయం సాధించిన క్రీడాకారులను ఎంపీపీ నూతి రమేష్ రాజు , జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి , గ్రామ సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్, స్థానిక ఎస్వీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, జడ్.పి.హెచ్.ఎస్ టేకుల సోమారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, మరియు ఉపాధ్యాయ బృందం మరియు వలిగొండ వ్యాయామ ఉపాధ్యాయులు గంజి చండీదాస్ , స్వామిరాజ్, మల్లేశం , సత్యవతి , మమత, ఐలయ్య లు క్రీడాకారులను అభినందించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన బీసు చందర్ గౌడ్



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఆత్మకూర్(ఎం) రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన దుంప సురేష్ కి రూ. 42500, శివ కుమార్ రూ. 32,500, సర్వేపల్లి గ్రామానికి చెందిన ఏషాబోయిన నరసమ్మకు రూ. 32500, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి శోభకి రూ. 18,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ తెలంగాణలో పార్టీలకు అతీతంగా పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవనిల మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ కోరే బిక్షపతి, రహీంఖాన్ పేట గ్రామ సర్పంచ్ దుంప వెంకటమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు సూద గాని లింగయ్య , మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మాధవి మల్లేష్ గౌడ్, సర్వేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడి వెంకటేష్ , మాజీ సర్పంచులు దంతూరి వెంకన్న గౌడ్, దంతూరి యాదగిరి మండల పార్టీ ఉపాధ్యక్షులు, శ్రీనివాస్ గ్రామ శాఖ ముఖ్య నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# యెల్లారెడ్డిగూడెంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**చిట్యాల, సెప్టెంబర్ 26(మనం న్యూస్ ):** నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణపతి యొక్క నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యెల్లందుల సత్తయ్య – భారతమ్మ, యెల్లందుల నవీన్ –సరిత, దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని గణపతి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## సీఐ మోతి రాము ను సన్మానించిన చింత కింది విజయ్



**వలిగొండ, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** రామాపురంలో మూవీ సాంగ్ రిలీజ్ అయి మంచి ఆదరణతో ముందుకు వెళుతున్నందున ఈ మూవీ షూటింగ్ కు రామన్నపేట సిఐ మోతీరం పూర్తిగా సహకారం అందించడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆ మూవీ కథ స్క్రీన్ ప్లే డైరెక్టర్ చింతకింది విజయ్ కుమార్ శాలువాతో సన్మానించారు. అదేవిధంగా వలిగొండ ఎస్సై ప్రభాకర్ ను కూడా విజయ్ కుమార్ సన్మానించారు.

## వలిగొండలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**వలిగొండ, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ గ్రంథాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని వారన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఐ టి పాముల రవీంద్ర, గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ, బీసీ హాస్టల్ వార్డెన్ సునీల్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, నాయకులు గంగ దారి రాములు, పాలకూరల వెంకటేశం, కాసుల వెంకన్న, పబ్బు సురేందర్, పలుసం రాజు, మారగోని నరసింహ, బత్తిని సైదులు, విజయ్, గ్రంథాల ఇన్చార్జి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల ఇంటి స్థలాలకు స్థల పరిశీలన చేసిన తాసిల్దార్



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** యాదాద్రి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలో ని అందరూ పత్రికా విలేకరులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల హెడ్ క్వాటర్లో ప్రభుత్వ భూమి సర్వే నెం 65,698 మరియు సర్వేపలి లోని సర్వే నెం 1 లలో గల భూమిని తహశీల్దారు ఏ ఆండాలు పరిశీలన చేయటం జరిగినది. వారి వెంట ఆర్ ఐ చిప్పలపల్లి యాదగిరి, సర్వేయర్ సమీర్ పాల్గొన్నారు.

## శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం చేసిన కే హెచ్ ఆర్

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** ఆత్మకూరు (ఎం)విఘ్నేశ్వరుని నవరాత్రుల సందర్భంగా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వర స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి , దేవాలయ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం

**– ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎం లో ఏర్పాటు చేయడం వర్షనీయమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంగడి స్థలంలో ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, సర్పంచ్ జన్నాయి కోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి, బీసీ సంఘాల జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, విగ్రహం దాత అంబోజు శ్రీనివాస్, రజక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి సత్యనారాయణ, వి ప్రశాంత్, విగ్రహం నిర్వహణ కమిటీ సలహాదారులు ఎలిమినేటి జహంగీర్, విగ్రహం నిర్వహణ కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్ రజక సంఘం నాయకులు, ఎలిమినేటి బుచ్చయ్య, ఎలిమినేటి యాదయ్య, రామస్వామి, ఉప్పలయ్య, ఎలేందర్, స్వామి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ల సహకారంతో ఆర్థిక సహాయం అందజేత



**భువనగిరి, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** భువనగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హన్మాపురం గ్రామానికి చెందిన జడల సత్యనారాయణ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. అతను బి ఆర్ ఎస్ పార్టీ క్రియాశీల సభ్యుడు. అతని కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులతో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో జడల సత్యనారాయణ భార్య జడల లతకు రెండు లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీ బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, బల్గూరి మసూద్ రెడ్డి, అనంతారం ఎంపిటిసి వెంకటేష్, భువనగిరి మండల వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, భువనగిరి మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ హనుమగంటి వెంకటేశం, మరియు గ్రామ శాఖ అధ్యక్షులు రాగల శ్రీనివాస, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ మరియు సీనియర్ నాయకులు సాదిని ఉపేందర్, గోమారి మహిపాల్ రెడ్డి, అనుమగంటి సత్యనారాయణ, రంగ మల్లేష్ గౌడ్, రంగస్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు పండుగ సురేష్, బుడుగుల పరమేష్, బండారి ప్రభాకర్, డాక్టర్ ఎర్రబోయిన నర్సింగ్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంక్షేమ పథకాలు అర్హులకే అందించాలంటూ సమావేశం బహిష్కరణ

**– సర్వసభ్య సమావేశంలో ఎలాంటి చర్చలు జరగకుండానే సమావేశం వాయిదా**



**వేములపల్లి సెప్టెంబర్ 26( మనం న్యూస్ ):** ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలు అర్హులకు కాకుండా అనర్హులకు అందుతున్నాయని ఆరోపిస్తూ మండల సర్వసభ్య సమావేశాన్ని కాంగ్రెస్, సిపిఎం పార్టీ ఎంపీటీసీలు బహిష్కరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశ ప్రారంభంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తుండగా వేములపల్లి2 ఎంపీటీసీ చైతన్య ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు కాకుండా అధికారుల ప్రమేయం లేకుండానే బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని ఆరోపిస్తూ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఆమెకు మద్దతుగా వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీపీ పుట్టల సునీత, ఎంపీటీసీ పల్లా వీరయ్యలు సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు సమావేశ మందిరంలోనే నిరసన వ్యక్తం చేసి బయటకు వెళ్ళిపోయారు. దీంతో అధికారులు, అధ్యక్ష ఉపాధ్యక్షులు లేకపోవడంతో సమావేశం కొనసాగించేందుకు సుమారు గంటపాటు వేచి చూసిన సమావేశ మందిరానికి రాకపోవడంతో సమావేశాన్ని ముగించారు. అనంతరం ఎంపీపీ పుట్టల సునీత మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు కాకుండా అధికార పార్టీకి చెందిన నాయకులు తమకు అనుకూలమైన వారికి అర్హత లేకున్నా బిసి బంధు, గృహలక్ష్మి, దళిత బంధులకు ఎంపిక చేస్తున్నా అధికారులు మాత్రం ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆరోపించారు. మండలానికి పూర్తిస్థాయి ఎంపీడీవో లేకుండా ఇంచార్జ్ పాలన కొనసాగడంతో సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత లోపించిందన్నారు. మండలానికి పూర్తిస్థాయి అధికారిని నియమించి మరోసారి క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన చేసి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి కానీ సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పార్టీ పథకాలుగా మార్చి నిజమైన లబ్ధిదారులకు మొండి చేయి చూపించరాదన్నారు. సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు ఇరుగు మంగమ్మ,తహసిల్దార్ శ్రీనివాస శర్మ,ఇంచార్జ ఎంపీడీవోసంగీత,సూపరింటెండెంట్ నరసింహ, ఏవో రుసేంద్రమని, వైద్యాధికారిని సుచరిత, పశు వైద్యాధికారి సందీప్,ఏ ఈ ఆదినారాయణ, చిన్ని నాయక్,నాగరాజు,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, బాలింతలకు,చిన్న పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన కౌన్సిలర్:శిరీష మోహన్ నాయక్



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 26 మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ మూడో వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలోని టీచర్లు మరియు ఆయాలు కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న కారణంగా గర్భిణీ మహిళలకు,బాలింతలకు మరియు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందడం లేదనే విషయం తెలుసుకొని మూడవ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ స్పందించి అంగన్వాడి సూపర్వైజర్ సైదాబీ మరియు ఆర్ పి నాగమణి చొరవతో గర్భిణీలకు,బాలింతలకు మరియు చిన్నపిల్లలకు పాలు,గుడ్లు మరియు తదితర పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తండ్రి లాంటి వారిని మీ అంగన్వాడి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తారని తెలియజేస్తూ ప్రతి గ్రామ గ్రామాల్లో అంగన్వాడి టీచర్ల ఆయాల సేవలు మరువలేనివని తెలియజేస్తూ అతి తొందర్లోనే సమ్మె ముగించి విధి నిర్వహణలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నానని తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారి నిరంజన్,బాలింతలు,గర్భిణీలు మరియు చిన్న పిల్లలు,వార్డు సభ్యులు తదితరులున్నారు.

# సాగర్ లో జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం దందా పట్టించుకోని అధికారులు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 26 మనం న్యూస్:** నిరుపేదల ఆహార భద్రత కోసం ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ సమీపంలో ఒక ఇంట్లో నుంచి పిడిఎస్ బియ్యాన్ని ఇలా పబ్లిక్ గా %ూా24ది%7023 నెంబర్ గల ఆటోలో తరలిస్తుండటం గమనార్హం.పోలీసులు ఎన్నిసార్లు దాడులు చేసి పట్టుకున్నా ఈ దందాలు ఆగటం లేదు. మరి ఈవిధంగా అక్రమ రవాణా జరుగుతూ ఉండటం దానికి సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో తెలియడం లేదు. దీనిని బట్టి చూస్తుంటే స్థానికంగా టన్నులకొద్ది అక్రమ నిల్వలు పేరుకుపోయి ఉంటాయని తెలుస్తుంది. మరి ఈ పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు ఎంతైనా ఉన్నదని స్థానికులు అంటున్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సహస్రనామార్చన అన్నదాన కార్యక్రమం



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 26 (మనం న్యూస్) :** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజు పురస్కరించుకొని వినాయక సహస్రనామార్చన పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏం గిరిధర్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి తంగళ్ళపల్లి సుగుణాకర్ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బురి మౌనిక శ్రీధర్ పాల్గొన్నారు. ప్రజలంతా ఐక్యమత్యంతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సేవా కార్యక్రమాలు ఇంకా గొప్పగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామపంచాయతీ సభ్యులు బబ్బూరి ధనలక్ష్మి గిరి గౌడ్, కమిటీ సభ్యులు భువనగిరి ఆంజనేయులు, బెజగం నవీన్ కుమార్ రాగి రాజా రమేష్, భువనగిరి నవీన్, బుడిగ సత్తయ్య,సంతోష్, మధుకర్, అభిషేక్, మచందర్, హరీష్, నాగరాజ్, మహిళలు భూలక్ష్మి, పద్మ, లలిత, శ్రావణి అవంతిక తేజ వాసవి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్నట్టు వ్యవహరిస్తున్న గవర్నర్ తమిళిసై బి.ఆర్.ఎస్ . సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్

**మనం మోత్కూర్ :** గవర్నర్ తమిళిసై గవర్నర్ గా కాకుండా బీజేపీ పార్టీ క్రియాశీల సభ్యురాలుగా ప్రవర్తించడం అనేది రాజ్యాంగానికే మచ్చ తెచ్చే విధంగా ఉందని రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి తన పదవిని మరచిపోయి ప్రతిపక్షం లో ఉన్నట్లు వ్యవహరిస్తోందని ఆర్.ఎస్ . సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ. ఇదివరకు యూనివర్సిటీ రిక్రూట్మెంట్ బిల్లును ,ఆర్టీసి బిల్లు ను , ఇప్పుడు ఎమ్మెల్సీ ప్రతిపాదనలను తిరస్కరించడం అనేది వారి పైషాశికత్వానికి అద్దం పడుతుందని. ప్రధాని మోడీ పార్లమెంట్ లో అవకాశం దొరికినప్పుడల్లా తెలంగాణ అసంబద్ధంగ ఏర్పడిందని తెలంగాణ ఏర్పాటును జీర్ణించుకోలేక రాష్ట్రం మీద విషం చిమ్ముతుండు . తెలంగాణ మీద ఇంత కక్ష రాజాకీయాలు చేస్తున్న బీజేపీ పార్టీలోని ఇక్కడి నాయకులు ఎందుకు నోరు మెదపరు?వారికి ప్రాణం లేదా అని అన్నారు ఇక్కడి యువత ఈ విషయాల గురించి ఆలోచించాలని అన్నారు గవర్నర్ గారు ఇదేవిధంగా ప్రవర్తిస్తే తెలంగాణను పరిపాలనలో ఇబ్బందులకు గురిచేస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా ఆగ్రహానికి గురికావలసి వస్తుందిని ఇకనైనా వారి ప్రవర్తనను మార్చుకొని మా పరిపాలనలో భాగం కావాలని కోరారు కార్యక్రమం లో బోడ శ్రీను , నల్ల ప్రభాకర్ ,గుంటి దేవ , దబ్బెటి శైలజ , ఇంద్ర జ్యోతి, మర్రి ఆనందం , కుసంపల్లి నర్సింహా, గుంటి ఆనందం , కుటిమిళ్ళ యాదగిరి , మండల సోమయ్య , కురుమిళ్ళ నరేష్ ,గోరెంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు .



# అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ,సెప్టెంబర్ 26 (మనం న్యూస్) :** అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని యాదగిరిగుట్టలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.పెన్షన్ ఈ ఎస్ ఐ సదుపాయం కల్పించాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు,హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు.వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని,60 సంవత్సరాలు దాటిన అంగన్ వాడీ ఉద్యోగులు, వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు చెల్లించాల ప్రభుత్వం డిమాండ్ చేస్తూ వారికి నిరసన ఖర్చుల నిమిత్తం కోసం పదివేల రూపాయలను విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట క్షేత్రంలో విశేష పూజలు

## వైభవంగా వెండి జోడు సేవ..... స్వామివారి నిత్య రాబడి 23,86,509.,

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వేకువ జామున సుప్రభాతంతో స్వయంభూవులను మేల్కొల్పిన అర్చకులు నిత్య విధి కైకర్యాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రధానాలయంలోని సువర్ణమయ ప్రతిష్ట అలంకార కవచమూర్తులను 108 సువర్ణ పుష్పాలతో అర్పించారు. మూల వరులను అభిషేకించి తులసీ దళాలు కుంకుమలతో సహస్రనామార్చనలు జరిపారు. అంతర్ ప్రాకార మంటపంలో హోమం నిత్య కళ్యాణం సుదర్శన నరసింహ హోమం నిత్య తిరు కళ్యాణ పర్వాలు ఆగమశాస్త్ర రీతిలో నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహన సేవలో సేవొచ్చం నిర్వహించారు. కొండపైన



రామలింగేశ్వర స్వామికి నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు సాయంత్రం అలంకార జోడి వెండి జోడి సేవలు దర్బారు సేవోత్సవము సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ......... స్వామివారి నిత్య రాబడి 23,86,509.............యాదగిరిగుట్ట



శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 23,86,509 వచ్చినట్లు ఆలయాధికారి తెలిపారు.

# రావిగూడెం ఉపసర్పంచ్ గుర్రం అంజయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మునుగోడు సెప్టెంబర్ 26(మనం న్యూస్) :** మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజున ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ దాత ఎమ్మెల్యే కూసుకుంట్లా ప్రభాకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల అప్పులను రద్దు చేయాలి: నూనె వెంకట్ స్వామి

## – చిట్యాల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా - ఎంపీడీవో లాజరుకు మెమోరాండం అందజేత

**చిట్యాల, సెప్టెంబర్గ 26(మనం న్యూస్ ):** గత 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో పొదుపు సంఘాలు అత్యంత క్రమశిక్షణగా బ్యాంకులకు వద్ద అప్పులు తీసుకుంటూ అద్భుతంగా చెల్లిస్తున్నారు. అఖండ భారత దేశంలో ఆదర్శప్రాయమైనటువంటి పొదుపు సంఘాలుగా చరిత్రకెక్కాయి. వీరి విషయంలోపొదుపు సంఘాల అప్పులనైన రద్దు చేయాలి లేదా ప్రతి పొదుపు సంఘానికి 20 లక్షల రూపాయలైనా చెల్లించాలి అని నూనె వెంకటస్వామి అన్నారు. 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో పొదుపు సంఘాలు అత్యంత క్రమశిక్షణగా బ్యాంకులకు వద్ద అప్పులు తీసుకుంటూ అద్భుతంగా చెల్లిస్తున్నారు. కనీసం పెన్షన్స్ స్కీమ్ గా ఉపయోగపడే అభయాస్తాన్ని రద్దు చేశాడు. అంతే కాకుండా వారి వద్ద తీసుకున్న డిపాజిట్లను కూడా నేటికీ చెల్లించలేదు. పావలా వడ్డీకే అప్పులను ఇస్తామని చెప్పిన కేసీఆర్ బ్యాంకు వడ్డీలను కూడా కడుతున్న నేపథ్యం లేదు. వడ్డీలు కడుతున్నామని చెప్పి చెక్కులని ఇచ్చి అందులో డబ్బులు వేయకుండా పొదుపు సంఘాలను మోసం చేస్తున్నాడు. విధిగా వీరందరికీ ఇన్సూరెన్స్ చేయాలి అంతేకాకుండా స్త్రీనిధి నుండి దసరా పండుగ సందర్భంగా ప్రతి పొదుపు మహిళకు 2000 రూపాయల చొప్పున బోనసివ్వాలని డిమాండ్ చేయడండం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్పిఎస్ నాయకులు చిట్టిమల్ల శ్రవణ్ కుమార్ యోధ, ఉయ్యాల లింగస్వామి గౌడ్, రొయ్య అంజయ్య, ఎన్నమల్ల ప్రదీప్, దొడ్డి యాదయ్య, ఎర్రమాద శ్రీనివాస్ పటేల్ రెడపాక లక్ష్మి, పానుగుల్ల పవిత్ర, సీమ సునీత, బూడిద సంజీవ, భాస్కర్ తదితరులు



# చాకలి ఐలమ్మ ధైర్యసహసాలు చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం

## –బీసీ రిజర్వేషన్ సాధన సమితి బి.ఆర్.ఎస్.ఎస్. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్

**మనం మోత్కూర్ :** తెలంగాణ సాయుధ పోరాటం కాలంలో చాకలి (చిట్యాల) ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు చైత్యనం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి దాయకమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి బి.ఆర్.ఎస్.ఎస్. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం మోత్కూరులో చాకలి ఐలమ్మ 128 వ, జయంతి సందర్భంగా స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పేద ప్రజల హక్కుల కోసం న్యాయ స్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది సబ్బండ వర్గాలకు ఆత్మ ప్రతీక ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎస్.పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, లోడంగి రామకృష్ణ, నిలిగొండ నర్సయ్య ఎర్రబెల్లి ముత్తయ్య వడకల నర్సయ్య శంకర్, స్వామి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెడల్స్ తో సత్కరించిన శాస్త్ర స్కూల్ యాజమాన్యం

**నకిరేకల్, సెప్టెంబర్ 26,(మనం న్యూస్):** 37వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ సిద్దిపేట లో జరిగిన పోటీలో పాల్గొన్న నకిరేకల్లోని శాస్త్ర స్కూల్ విద్యార్థులని వారికి వచ్చిన మెడల్ తో సత్కరించి, వారిని అభినందించిన స్కూల్ యాజమాన్యం.మెడల్స్ అందుకున్న వారిలో నకిరేకంటి గౌతమ్, ఇశాంత్,మజీరా, సంజన, ఉన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరిత, ఎఓ నాగేష్ రావు, రాకేష్ మరియు పాల్గొన్నారు.



## గద్దర్ అన్న యాదిలో సభను విజయవంతం చేయాలి:డాక్టర్ కందుల మధు,ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్

**కోదాడ,సెప్టెంబర్ 26 మనం న్యూస్:** గద్దరన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా అమరవీరుల స్పూర్తి ర్యాలీ తెలంగాణా అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా,, కందుల మధు మరియు టీఎస్ యు ప్రెసిడెంట్ ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 1న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగు గద్దర్ అన్న యాదిలో సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.గద్దరన్న స్మృతిలో అమరవీరులను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ శ్రీకాంతా చారి విగ్రహం నుండి మొదలై చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర నినాదాలు ఇస్తూ పూల మాల వేసి చాకలి ఐలమ్మ కు ఘనమైన నివాళి ఘటించడం జరిగిందిఆతరువాత ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ కొనసాగింది ర్యాలీ ముగింపు కు ముందు తెలంగాణ తల్లికి పూల మాల వేసి నివాళి ఘటించడం జరిగింది అమరుల స్పూర్తి తో గద్దరన్న యాదిలో జరుగు సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఇట్టి ర్యాలీ లో 6 మండలాల కో-ఆర్డినేటర్లు పోలంపల్లి బాబు,రేపాకుల నరేష్,మోసిన్ బేగ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతి పూజలో పాల్గొన్న (6 వ) వార్డు మెంబర్ బీసీ సెల్ అధ్యక్షుడు ఉడుత శ్రీశైలం నాగలక్ష్మి దంపతులు



**మునుగోడు సెప్టెంబర్ 26(మనం న్యూస్) :** మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున (6 వ) వార్డు మెంబర్ బీసీ సెల్ అధ్యక్షుడు ఉడుత శ్రీశైలం నాగలక్ష్మి దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో పలువురు చేరిక



**మునుగోడు సెప్టెంబర్ 26(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున బీజేపీ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున జాయిన్ అయ్యారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు చేపట్టిన అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు, ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ ఈదా నిర్మల శరత్ బాబు, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి, మిరియాల మధుకర్, అల్వాల వెంకన్న, పందుల శ్రీను,దుబ్బ రాజు, ఈద రాములు, పోలే రాజు, ఉడుత సైదులు, ఆయా గ్రామాల వార్డ్ మెంబర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి



**హాలియా :** బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, మాజీ మంత్రివర్యులు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి,ఘన నివాళులు అర్పించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షుడు దుండిగల్ శ్రీను, దేవస్థానం చైర్మన్ రామలింగయ్య, తొమ్మిదో వార్డు ఇంచార్జ్ మాతంగి కాశయ్య, యూత్ అధ్యక్షుడు సైదాచారి, 12 వ వార్డు అధ్యక్షుడు గోపీశెట్టి సైదులు,పోతుగంటి తిరుమల్,జటావత్ రమేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు వీర్రాజు, దుండిగల్ నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మర్రిగూడ, సెప్టెంబర్ 26(మనం న్యూస్ ):** మండల కేందంలో విరనారి వనిత చాకలి ఐలమ్మ 128 వ జయంతి వేడుకలు మర్రిగూడ మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఐలమ్మ చిత్ర పటానికి మర్రిగూడ మండల రజక సంఘం నాయకులు మర్రిగూడ మండల మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య వివిధ కుల సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.భూమి కోసం, భూక్తి కోసం,వెట్టిచాకిరీ విముక్తి కోసం, పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన దిరవనీత విరానారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య,మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్,సిలివేరు వెంకటేష్,పగడాల రఘు,సిలువేరు శీను, వెంకటపేట చంద్రయ్య, పగడాల చిన్న అంజయ్య, వెంకటంపేట శేఖర్, పగడాల నాగేష్, కొలుకులపల్లి యాదయ్య, పగడాల లింగయ్య, పగిళ్ల గిరి, ఎలిమినేట్ సత్తిరెడ్డి, జమ్ముల వెంకటేష్, కోరే సాయిరాం పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**చిట్యాల :** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత,చిట్యాల (చాకలి) ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు అన్నారు. ఈ రోజు ఐలమ్మ జయంతి సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు ఆమెకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,ఆమె చేసిన సేవలను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,జాల్ తండా సర్పంచ్ స్వామి నాయక్,మిట్టపల్లి శ్రీనివాస్ గుప్త,ప్రకాశ్,గాలి నరేందర్ రెడ్డి, వెంకన్న యాదవ్, కోటి, గంగయ్య, గడ్డం మధు, లక్ష్మయ్య, షేక్ రఫీ,రవి,ఇస్రం లింగస్వామి, వాడపల్లి శ్రీను ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు...

## వీర నారి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,సెప్టెంబర్ 26 మనం న్యూస్:** తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్మరణీయం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్ల యాదవ్ అన్నారు.మంగళవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ 124వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రజాకారులో పెత్తందారుల బానిసత్వాన్ని వెట్టి చాకిరి నుంచి ప్రజలను విముక్తి చేయడానికి జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి చాకలి ఐలమ్మ అన్నారు.చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర చాకలి ఐలమ్మ తెగువ భవిష్యత్ తరాలకు పదిలంగా ఉండేందుకు పాఠ్యాంశాలలో ఆమె చరిత్రతో పాటు చాకలి ఐలమ్మ విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సట్టు నాగేశ్వరరావు,తిరుమలగిరి రాధాకృష్ణ బీసీ సంఘం నాయకులు ఈదుల కృష్ణయ్య,వెంపటి మధు,చందు నాగేశ్వరావు,డాక్టర్ బ్రహ్మం,వీరభద్రా చారి,కృష్ణయ్య,సంగిశెట్టి గోపాల్,రామ్ రెడ్డి,వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ హయాంలో గిరిజన తాండల రోడ్లకు మహర్దశ

**రవాణా వ్యవస్థ మెరుగులి లిపరిచేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు**
**-నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు**
**- లిదేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**

**చింతపల్లి సెప్టెంబర్ 26(మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో గిరిజన తాండల రోడ్లకు మహర్దశ రావడం జరిగింది అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం చింతపల్లి మండలం బోటిమిది తండా వద్ద రూ 1.17కోట్లతో బిటి రోడ్డు పనులకు, చౌల తండా వద్ద రూ.1.40కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రవాణా వ్యవస్థ మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం బిటి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, దండేటికార్ ప్రసాద్,సుమన్ నాయక్,బాదేపల్లి నిరంజన్,బిచ్యనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అసత్య ప్రచారాలు మానుకోవాలి



**వేములపల్లి సెప్టెంబర్26( మనం న్యూస్ ) :** వేములపల్లి మండలంలో ని రావులపెంట గ్రామం నుంచి ఈనెల 24 వ తేదీన సిపిఎం పార్టీ నుంచి 200 మంది భారస పార్టీలో చేరారని స్థానిక ఎంపీటీసీ,సర్పంచి ఎమ్మెల్యే మెప్పితం కోసం ప్రజలను మభ్యపెట్టి తప్పుడు స్టేట్మెంట్ ఇస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు పోలబోయిన వరలక్ష్మి,మండల కమిటీ సభ్యులు శీలం చిన్నసైదులు అన్నారు. మంగళవారం మండలంలోని రావులపెంట గ్రామంలో వారు మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం పార్టీకి సంబంధించిన ఏ ఒక్క కార్యకర్త కూడా భారాస పార్టీలో చేరలేదన్నారు. ఇండ్ల పేరుతో,దళిత బంధు పేరుతో దళితులను వెనకబడిన తరగతులకు సంబంధించిన ప్రజలను మాయ మత్తులో ముంచుతున్నారన్నారు. గ్రామంలో ప్రజా ప్రతినిధులు గతంలో భారసలో చేరిన వాళ్లకే మళ్లీ కండువాలు కప్పి వివిధ పార్టీల నుంచి వచ్చిన వాళ్ళని చెప్పిఎమ్మెల్యే దగ్గర మెప్పు పొందే పద్ధతులు వ్యవహరిస్తున్నారని ఇలాంటి తప్పుడు ప్రకటనలు మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఐదు సంవత్సరాల నుండి ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు గాని ఇచ్చిన దాఖలాలు లేవు ఇప్పుడు ఎలక్షన్లు వచ్చినయ్ అని చెప్పి ప్రజలను మభ్య పెట్టేందుకు తప్పుడు మార్గాన్నించుకుంటా ఉన్నారు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి కందుల నాగిరెడ్డి, ఇంద్ర పెల్లి మారయ్య శీలం పద్మ జిన్న మోహన్ రెడ్డి, గుంటి ధర్మయ్య పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత సాధ్యం: సాయి సన్నిధి చైర్మన్ మంచకంటి ధనంజయ్య



**చింతపల్లి సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉన్నప్పుడు మానసిక ప్రశాంతత లభిస్తుందని చింతపల్లి సాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ్య తెలిపారు. హైదరాబాద్ సాగర్ కాంప్లెక్స్ లోని శ్రీ రేణుక రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో మెల్లురి నవీన్ శర్మ సమక్షంలో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్ పిఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్లో ఈనెల 29 న నిర్వహిస్తున్న సామూహిక మహా కాల సర్ప సహిత ఆశ్లేష నక్షత్ర యామక సర్ప పూజ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ధనుంజయ గుప్త మాట్లాడుతూ..సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరుకావాలని తెలిపారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయుటకు తగిన వసతులు కల్పించనున్నారు.

## మార్కండేశ్వర దేవాలయానికి



**దాతలు వెలువ**

**చింతపల్లి సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ లోని వేంకటేశ్వరనగర్(మాల్) శ్రీ శివ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన బాస లక్ష్మణ్ సతీమణి లలిత (న్యూ భారత్ హెూటల్ నిర్వాహకులు) రూ.30000/- విలువగల వస్తు సామాగ్రిని సోమవారం రాత్రి అందించారు. ఈ సందర్భంగా పగడాల కనకయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు పగడాల ముత్తు ఆలయంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘు సభ్యులు మత్తుతోపాటు దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**త్రిపురారం, సెప్టెంబర్ 26 మనం న్యూస్:** నిజాం నవాబుకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ప్రజా ఉద్యమాన్ని నిర్మించి మహిళా సంక్షేమం కోసం పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదే అని త్రిపురారం మండల ఎంపీపీ లిఅనుముల పాండమ్మ %ం%శ్రీనివాస్ రెడ్డిలి కొనియాడారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఎంపిడివో ఆఫీస్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో అలివేలు మంగమ్మ, మండల ఎంపీపీ అనుముల పాండమ్మ %ం%శ్రీనివాస్ రెడ్డి , వైస్ ఎంపీపీ మట్టయ్య,ఎంపీటీసీ చిలుముల శ్రీను కో ఆప్షన్ నెంబర్ హుస్సేన్ నిలయగూడెం సర్పంచ్ ముడిమల్ల బుచ్చి రెడ్డి , గ్రామపంచాయతీ కార్యదర్శి సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు ఆఫీస్ సిబ్బంది కలకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి. మృతురాలు కుటుంబ సభ్యులకు



**బీఎల్ఆర్ ఈశ్వర బంధం ద్వారా భోజన సదుపాయం**

**మనం న్యూస్ సెప్టెంబర్26) :** మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లెంల లక్ష్మమ్మ భర్త సత్తయ్య(67)గత కొంత కాలంగ తీవ్ర అనారోగ్యం తో బాధపడుతూ మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ బీఎల్ఆర్ ఈశ్వర బంధం భోజనాలకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి దూర ప్రాంతాల నుండి వచ్చిన బంధువులకు మరియు కుటుంబ సబ్యులుకి 150మందికి ఉచిత భోజనాల సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా పుల్లెంల సతీష్ మాట్లాడుతూ ఈశ్వర బంధం ద్వారా సామజిక వేత్త బీఎల్ఆర్ దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యలకు భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.ఈకార్యక్రంలో పాతకోటి అరుణ్ దర్శనం కుమార్ ఉదయ్ చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



**చింతపల్లి సెప్టెంబర్ 26 (మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం మోకాళ్ళతో వంగి తమ డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా చేపట్టారు.మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో భాగంగా 7వ రోజు మోకాళ్లపై నిలబడి నిరసన తెలపడం జరిగింది. తమ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ఇప్పటికైనా సవతి తల్లి ప్రేమ చూపొద్దని, ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సాలమ్మ ,ఎర్రమళ్ళ వెంకటమ్మ ,ప్రభుత్వ డిమాండ్ చేశారు .గత. 6 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ,నెలకు 3000 రూపాయల జీతం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బరి, సిద్దే సైదమ్మ ,రాములమ్మ ,పద్మ పార్వతమ్మ, గీత ,పుష్ప ,లక్ష్మమ్మ పాల్గొన్నారు

## శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నిమజ్జన ఊరేగింపు

**- లడ్డూను వేలం పాటలో 37,516లకు దక్కించుకున్న మసి ముక్కు లింగయ్య అంజమ్మ దంపతులు**



**వేములపల్లి సెప్టెంబర్ 26 ( మనం న్యూస్):** మండలంలోని అన్నపరెడ్డిగూడెం గ్రామంలో శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు జరిపి ఉచితఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుని లడ్డుకు వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన మసిముక్కు లింగయ్య అంజమ్మ దంపతులు 37,516 రూపాయలకు దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు గ్రామస్తులు గణనాథుని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కట్టెబోయిన రాము, రాజేష్, కళ్యాణ్, లింగరాజు, అనిల్, నరేష్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావాలి

**- తీర్థయాత్రలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసిన కూనూరు సంజయ్ దాస్ గౌడ్**



**చిట్యాల, సెప్టెంబర్ 26(మనం న్యూస్ ):** వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో మూడో సారి బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో నల్లగొండ జిల్లాలో 12 ఎమ్మెల్యే స్థానాలు భారీ మెజారిటీతో గెలుపొందాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మూడోసారి గెలవాలని ఆకాంక్షిస్తూ దానికి తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ చేపట్టిన మూడు రోజుల "తీర్థయాత్రలు" కార్యక్రమం ఈ నెల 24వ తేది ఆదివారం మొదలై నేటి తో ముగిసింది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర%శీ% లోని నల్లగొండ జిల్లా చిట్యాల నుండి ప్రారంభమై భువనగిరి యాదాద్రి జిల్లా లో య ా ద గ ి ర ి గ ు ట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, సిద్దిపేట, జనగాం జిల్లాలో కొమరెల్లి మల్లికార్జున స్వామి, కొండ పోచమ్మ దేవాలయం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, జగిత్యాల జిల్లాలో కోటిలింగాల దేవాలయం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజయ్ దాస్ గౌడ్ చేశారు. వేములవాడ రాజన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సంజయ్ దాస్ గౌడ్ ను వేద పండితులు ఆశీర్వదించి సన్మానించారు. . తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు చేపట్టి దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. ఎన్నికల తర్వాత మళ్లీ మూడో సారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరొకసారి యాత్ర చేపట్టి మొక్కిన మొక్కులను తీర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి రాజు, కూనూరు పెద్ద నరసింహ గౌడ్, కొండోజు సురేష్, అనుముల వెంకటాచారి, సత్యనారాయణ, బైరు మంగమ్మ, ఉమా, తండ శోభ తదితరులు పాల్గొన్నారు.